

అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్

08 పేజీలు | శనివారం 25 నవంబర్ 2023 | www.navatelangana.com

కేసీఆర్‌ను జైలుకు పంపిస్తాం

- అవినీతిపై విచారణ చేసితీరుతాం
- పదేళ్లలో తెలంగాణను కేసీఆర్ నాశనం చేశాడు : అమిత్ షా



వార్త మెయిన్ పేజీలో...

నీ గుర్తు కన్నా నువ్వే బాగున్నవ్

- అధికారి వేధించాడని స్వతంత్ర అభ్యర్థిని ఆవేదన

2లో...





మాట్లాడుతున్న పీసీసీ జమ్మూకాశ్మీర్ వైస్ ప్రెసిడెంట్ షానవాజ్

కాంగ్రెస్ వస్తే.. అభివృద్ధికి ఫుల్‌స్టాప్

- మూడోసారీ కేసీఆరే సీఎం
- రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కాంగ్రెస్ ఒక వేళ అధికారంలోకి వస్తే అభివృద్ధికి ఫులిస్టాప్ పడుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. మూడు గంటల కరెంట్ కావాలా..? బీఆర్ఎస్ ఇచ్చే 24 గంటల కరెంట్ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా రెండోసారి జాజాల సురేందర్ గెలవబోతున్నాడని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి అన్నం పెట్టే విధంగా అభివృద్ధి చేశారన్నారు.

రాష్ట్రంలో అత్యధిక అభివృద్ధి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, జరగబోయే ఎన్నికల్లో గెలిచి తెలంగాణకు మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ పగ్గాలు చేపట్టబోతున్నారని దీమా వ్యక్తం చేశారు. మిగతా 2లో...



మాట్లాడుతున్న హరీశ్‌రావు

బీజేపీ, బీఆర్ఎస్ దోస్తీతోనే కవిత అరెస్ట్ కాలే

- పీసీసీ జమ్మూ కాశ్మీర్ వైస్ ప్రెసిడెంట్ షానవాజ్

నవతెలంగాణ-బోధన్

బిజెపి, బీఆర్ఎస్ పార్టీ మధ్య ఉన్న బంధంతోనే లిక్కర్ స్కాంలో చార్జిషీట్ దాఖలైన ఎమ్మెల్సీ కవితను సిబిఐ అరెస్టు చేయడం లేదని పీసీసీ జమ్ము కాశ్మీర్ ఉపాధ్యక్షులు షానవాజ్ ఆరోపించారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికలపై దేశ ప్రజల చూపు ఉందని, కావున ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ రాష్ట్రం అన్ని భాషల సంస్కృతి సంప్రదాయాన్ని కలిగి ఉందని కావున మన ఆస్తిత్వం, మనుగడకోసం పోరాడక తప్పదన్నారు. మిగతా 2లో...

విద్యార్థినులతో అసభ్య ప్రవర్తన

- కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించగా దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగిం చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ పెర్కిట్ ఉర్దూ మీడియం పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది.

వార్త మెయిన్ పేజీలో...



ఉపాధ్యాయుడిని తరలిస్తున్న పోలీసులు

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ పి.ఎస్ సూక్ష్మ పరిశీలకులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు అర్ధర్ వర్చాయియో,జగదీశ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలోని ప్రతి అంశంపై సూక్ష్మ పరిశీలకులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ కు ముందు, తర్వాత ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మాక్ పోల్ నిర్వహణ సమయంలో ఏజెంట్‌లు ఎంతమంది వచ్చారో సరిచుకోవాలని, తప్పనిసరిగా 50 ఓట్లతో మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. మిగతా 2లో...



మాట్లాడుతున్న జితేశ్ వి పాటిల్



కాంగ్రెస్‌లో చేరిన భిక్కనూర్ ఎంపీపీ

కేసీఆర్ పోటీ చేస్తున్నా.. ఆగని వలసలు

- బీఆర్ఎస్ నుంచి పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతర పార్టీల్లోకి..
- కేటీఆర్ సమన్వయం చేస్తున్నా.. మారని తీరు
- కేసీఆర్‌కు ఎదురుగాలి?

8లో...

నేడు మోడీ రాక

- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన జిల్లా పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బహిరంగ సభకు నేడు మోడీ హాజరుకానున్న నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కామారెడ్డి పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో ఉన్నందున టేక్రియాల్ 'ఎక్స్' రోడ్ నుండి కామారెడ్డి కొత్త బస్టాండ్, అశోక నగర్ 'ఎక్స్' రోడ్ వైపు వెళ్ళే వాహనాలకు మధ్యాహ్నం 12-00 గంటల నుండి సాయంత్రం 4:00 ల వరకు అనుమతి లేదనీ, కామారెడ్డి పట్టణం లోకి వెళ్ళే వాహన దారులు బైపాస్ ద్వారా రామారెడ్డి బ్రిడ్జ్, సిరిసిల్ల బ్రిడ్జ నుండి పాత బస్టాండ్, నిజాంసాగర్ 'ఎక్స్' రోడ్ ఇతరా మార్గాల ద్వారా కొత్త బస్టాండ్, అధే విధంగా హైదరాబాద్ నుండి నిజామాబాద్ వెళ్ళే వాహనములు నర్సన్నపల్లి నుండి బస్ స్టాండ్‌కు వచ్చి తిరిగి నర్సన్నపల్లి ద్వారా నిజామాబాద్‌కు వెళ్లాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ బహిరంగ సభకు వాహనాలలో వచ్చే ప్రజలు వారి వాహనాలను స్థానిక సిఎస్ఐ చర్చ్ గ్రౌండ్, గంజ్ మార్కెట్, వీక్లీ మార్కెట్‌లలో నిలుపుకొని అక్కడి నుండి కాలినడకన సభ ప్రాంగణం లోనికి రావలనీ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఇట్టి ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసు వారికి సహకరించ వలసిందిగా కోరారు.

c m y k

నవతెలంగాణ

అవకాశం ఇవ్వండి అందుబాటులో ఉంటా

• కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన యువకులకు కండువా కప్పుతున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఒకసారి అవకాశం ఇవ్వాలని ,అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పెర్కిట్ యందు గురువారం రాత్రి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు నమ్మి బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెడితే మోసం చేసిందని,, కుటుంబ పాలన సాగిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లోపు నెరవేరుస్తామని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆర్మూర్ అభివృద్ధిలో కాంగ్రెస్, బీజేపీ పాత్ర ఉందా..?

• ఏనాడైనా సాయం చేశారా.? : జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



ఆర్మూరు అభివృద్ధితో కాంగ్రెస్, బీజేపీలకు ఏమైనా సంబంధం ఉందా?. మీకేనాడైన నయాపైసా సాయం చేశారా?. కనీసం మిమ్మల్ని పలకరించారా? అని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఓటర్లను ప్రశ్నించారు. 'నేను మీరు పెంచుకున్న బిడ్డను..మళ్లీ నన్ను దీవించండి. నా జీవితం ప్రజాసేవకే అంకితం' అని అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో మండల 5 వంథాలకు చెందిన మున్నూరు కాపు కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఆర్మూర్, నందిపేట్ తదితర ప్రాంతాల్లో మున్నూరు కాపు సోదరులకు అద్భుతమైన ఫంక్షన్ హాళ్ల నిర్మించా అని అన్నారు. బైపాస్ రోడ్ల వల్ల మీరు నివసించే ప్రాంతాల్లో కాలుష్యం తగ్గిందని, మీ భూముల ధరలు అమాంతం పెరిగిపోయాని అన్నారు. ఆర్మూర్ కు వందపడకల ఆసుపత్రి సాధించామని తెలిపారు. కిడ్నీ బాధితుల కష్టాలు తొలగించడానికి ఆర్మూర్ కు డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయించానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు నీతి, నియమం లేని పార్టీలని, పార్టీలను ఆదరిస్తే అడుక్కుతినాల్సిందేనని అన్నారు. మూడోసారీ నాదే విజయం అని జీవన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బారాస నాయకుడు పండిత్ పవన్, కౌన్సిలర్లు అయ్యప్ప శ్రీనివాస్, మేడిదాల రవి గౌడ్, ఆకుల రాము , కాశీరాం, సుధాసీడ్స్ చిన్నారెడ్డి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే.. అభివృద్ధికి ఫుల్‌స్టాప్

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రజలకు కెసిఆర్ మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టపోతున్నారని అన్నారు. పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేశామని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేశామని, 100 పడకల ఆసుపత్రి పనులు వేగంగా నడుస్తున్నాయన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బారాస ప్రభుత్వం మూడోసారి ఏర్పడగానే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, సౌభాగ్య లక్ష్మీ పథకం కింద మహిళలకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మహిళల ఖాతాలో జమ చేస్తామన్నారు. రాష్ట్రంలో అసైన్మెంట్ భూములకు పట్టాలు అందించి, ఆ భూములకు రుణాలు మంజూరు తో పాటు, అమ్మకాలు కొనుగోలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్ కు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బి బి పాటిల్, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఉడుముల సత్యనారాయణ, ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి, బైండ్ల పోచన్న, ప్రశాంత్ గౌడ్,పద్మ శ్రీకాంత్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు తీరు మార్చుకోవాలి

• కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్

• కార్యకర్త అరెస్టు పట్ల వేల్పూర్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



వేల్పూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సునీల్‌కుమార్

కాంగ్రెస్ కార్యకర్తల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలని లేకుంటే వారి పేర్లను రెడ్ డైరీలో రాసి పెడతామని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన వేల్పూర్ పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల దౌర్జన్యాన్ని ప్రజలు గమనించాలన్నారు. అంక్సాపూర్ గ్రామానికి చెందిన చరణ్ అనే వ్యక్తిపై ఉదయం వేల్పూర్ పోలీసులు దాడి చేశారన్నారు. ఎందుకు దాడి చేశారని చరణ్ ప్రశ్నిస్తే నీ వద్ద డబ్బులు ఉన్నాయని పేర్కొంటూ ఇంట్లు, కారులో సోదాలు చేశారన్నారు. ఎలాంటి డబ్బులు దొరకనప్పటికీ సెల్ ఫోన్ లో డబ్బులకు సంబంధించిన మెసేజ్ ఉందని, ఉదయం తొమ్మిది గంటల 25 నిమిషాలకు చరణ్ ను వేల్పూర్ పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చారన్నారు. మధ్యాహ్నం అయిపోతున్న కనీసం భోజనానికి కూడా చరణ్‌కు అనుమతి ఇవ్వలేదన్నారు. ఇదంతా ఏంటని ప్రశ్నిస్తే మీకు వచ్చిన మెసేజ్‌ను పరిశీలిస్తున్నామని తెలిపార న్నారు. ఒక వ్యక్తి బ్యాంకులో ఉన్న డబ్బులను ఇన్వెస్టిగే షన్ చేసే అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారని? ఈ సందర్భంగా సునీల్ కుమార్ ప్రశ్నించారు. పోలీసులు చదువుకొని ఉద్యోగాలు సంపాదించారా? లేక దొంగతనంలో ఉద్యోగాలు సంపాదించారా? అన్నారు. పోలీసుల తీరు చూసి ప్రజలు నవ్వుతున్నారన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి గ్రామాల్లో మేకలు, మద్యం విచ్చలవిడిగా పంచుతున్న పోలీసులకు కనిపించడం లేదా అన్నారు. తమపై కేసులు పెట్టి మనోస్థైర్యం దెబ్బతీసే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తలు ఎవరు భయపడొద్దని కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటామన్నారు. మనోధైర్యం కోల్పోకుండా కార్యకర్తలు, ప్రజలు భయపడకుండా గట్టిగా కొట్లాడాలని, ఎన్నికల్లో విజయం సాధిస్తున్నామన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని, పోలీసులు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలన్నారు. లేకుంటే తమ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసే పోలీసుల పేర్లను రెడ్ డైరీలో రాసి పెడతామన్నారు. తర్వాత జరిగే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

నీ గుర్తు కన్నా నువ్వే బాగున్నవ్

• అధికారి వేధించాడని స్వతంత్ర అభ్యర్థిని ఆవేదన

నవతెలంగాణ-కామారెడ్డి

'నీ గుర్తు కన్నా నువ్వే బాగున్నావని' కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తనను వేధించారని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంగిలి పెల్లి భార్గవి ఆరోపించారు. శుక్రవారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు మాక్ పోలింగ్‌ను కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. మాక్ పోలింగ్‌లో చూడడానికి స్వతంత్ర అభ్యర్థి అయిన మంగిలి పెల్లి భార్గవి తన తండ్రితో కలిసి వెళ్లి చూడగా తనకు కేటాయించిన గుర్తు బేబి వాకర్ ఆ గుర్తు కుడి పక్కన, ఎడమ పక్కన సరిగా కనిపిస్తే లేవని దీంతో ఓటు వేసే వారికి ఎలా కనిపిస్తుందని ఆమె అక్కడి అధికారులను ప్రశ్నించారు. మాకేమి సంబంధం లేదని రిటర్నింగ్ అధికారిని అడగమని అక్కడి సిబ్బంది సూచించారు. ఆమె రిటర్నింగ్ అధికారిని ప్రశ్నించగా గుర్తును గమనించి, ఆ గుర్తు కన్నా నీ గుర్తు బాగుందని, నీ అందాన్ని చూసి ఎవరైనా ఓట్లు వేస్తారని అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులను సైతం కొనుగోలు చేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వారిని వేదిస్తున్నారన్నారు. తాను చదువుకున్న నిరుద్యోగినేని 2017 సంవత్సరంలో గురుకుల పిఈటి కోర్టు కేసు క్లియర్ అయిన ఉద్యోగాలు భర్తీ చేయని తెలంగాణ ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే కేసీఆర్ పై పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-బాల్కొండ

తన ఆరోగ్యం సరిగా లేనందున మనస్థాపానికి గురై మండల కేంద్రానికి చెందిన గజ్జల విద్యాసాగర్ (55) శుక్రవారం మధ్యాహ్నం 4 గంటల సమయంలో ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కూతురు సుంకం లక్ష్మీ ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎస్సై కే గోపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

-మొదటిపేజీ తరువాయి

ఏజెంట్ల సలహాలు, సూచనలు నోట్ చేసుకొని సాధారణ పరిశీలకులకు తెలియజేయాలన్నారు. మాక్ పోల్ అనంతరం ఓట్లను క్లియర్ చేసేందుకు క్లియర్ బటన్ నొక్కాలని, అనంతరం ఈవీయం లను సీజ్ చేసి రెసెప్షన్ కేంద్రంలో అందజేయాలని అన్నారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ రాజారాం, నోడల్ అధికారి రఘునందన్, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ దోస్తీతోనే కవిత అరెస్ట్ కాలే

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్ బిజెపి కుమ్మక్కై లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. జమ్మూ కాశ్మీర్‌ను యూటీగా విడదీయడంపై బీజేపీని అక్కడి ప్రజలు ఆదరించడం లేదన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఆరు గ్యారెంటీ స్కీం లను అమలు చేస్తున్నామని, తెలంగాణలో కూడా ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బీహార్ ఎపిసిసి ప్రతినిధి ఉమర్ ఖాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి హయాంలోని జిల్లా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ అమలు చేసే నల్ల చట్టాలకు కేసీఆర్ ఆమోదం తెలుపుతున్నారని, కాబట్టి కెసిఆర్, బిజెపి ఒకటేనని అన్నారు. ఈ సభలో జిల్లా నాయకులు తాహిర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, కౌన్సిలర్ శరత్ రెడ్డి, నాయకులు పాషామోహినోద్దీన్, హరికాంత్ చారి, గంగాధర్ పట్వారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, మజ్లీస్ ఒకే తాను ముక్కలు

• దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసింది బీజేపీ

• వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

• మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌రావు చవాన్

నవతెలంగాణ-లింగంపేట

బీజేపీ, బీఆర్ఎస్, మజ్లీస్ పార్టీలు ఒకే తాను ముక్కలు అని, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావు చవాన్ అన్నారు. శుక్రవారం రాత్రి లింగంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాలతో భారీ ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్లో సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం పక్కా అని 100 శాతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ పార్టీ దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని నిత్యావసర సరుకులు పెంచి పేదల నడ్డి విరిచిందని సంపన్నుల చేతుల్లో దేశాన్ని తాకట్టు పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు గ్యారెంటీలతో పేదలు మహిళలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని ఏడో గ్యారెంటీ ఎల్లారెడ్డి అభ్యర్థి మదన్మోహన్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీగా ఉడిన



ఐదేళ్లపాటు ప్రజల కు నిరంతర సేవలు చేస్తూ మదన్ మాస్ లీడర్ గా ఎదిగారని పేర్కొన్నారు.

పింఛన్లు ఆపితే ప్రజలు తరిమి కొడతారు : మదన్‌మోహన్

అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే పింఛన్లు ఆపుతామని బెదిరిస్తున్నారని ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరపడ్డాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్‌రావు అన్నారు. కారు పంచర్ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

షబ్బీర్ అలీకి ఓటు వేయండి : టీడీపీ



ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

షబ్బీర్ అలీకి ఓటు వేయండి అని టిడిపి నాయకులు, కార్యకర్తలు కోరారు. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీకి మద్దతుగా నగరంలోని దుబ్బ, సంజీవయ్య ప్రాంతంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా ప్రజలకు అందిస్తుందని ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరికి తెలిపారు. షబ్బీర్ అలీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని, గ్యాస్ సిలిండర్ 500కి ఇస్తారని అన్నారు. కార్యక్రమంలో రేంజర్ల సురేష్, కోయేడి నర్సింలు, అంబిక సత్యనారాయణ, లవంగ రాజు, అశోక్ అర్సపల్లి, రమేష్ గౌడ్, గంగాధర్ చెరుకు, గంగొనే రాజేశ్వర్, రవి కుమార్ పాటిల్, యూసఫ్, లక్ష్మి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో జోరుగా చేరికలు

ఆహ్వానించిన డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ పార్టీలో రోజు రోజుకు భారీ సంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతిని ధులు చేరుతున్నా రని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్ వాయి మండలంలోని రూప్ల నాయక్ తండా గ్రామవాసి ఇందల్‌వాయి సహకార సొసైటీ డైరెక్టర్ బదావత్ సుధాకర్ నాయక్, రూప్ల నాయక్ తండా గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బాధావత్ వసంతరావు, భధవత్ గబ్బర్ సింగ్, భగవత్ తిరుపతి, భగవత్ జగన్ ఎమ్మెల్యే అభ్యర్థి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరు కలిసి కట్టుగా పనిచేసి గెలుపె ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇందల్ వాయి మండల పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీ కండువావేస్తున్న భూపతిరెడ్డి

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశా

- మహిళా డిగ్రీ కళాశాల కోసం కృషి చేస్తా
- ప్రజలు ఆలోచనతో ఓటేయాలి
- మీట్ ది ప్రెస్‌లో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త



మాటాడుతున్న బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమించానని, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగానని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరిగిందని, మహిళా డిగ్రీ కళాశాల కోసం కృషి చేస్తానని, ప్రజలు ఆలోచించి గతానికి ప్రస్తుతానికి తేడా ఏమిటో చూసి ఓటు వేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్ గుప్త అన్నారు. నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త జిల్లాలకే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లు ఇచ్చారు..కానీ పాత జిల్లా అయిన కూడా ఇక్కడి కలెక్టరేట్ పరిస్థితి సిఎం దృష్టికి తీసుకువెళ్ళి నూతన కలెక్టరేట్ మంజూరు చేయించి కట్టించామని అన్నారు. యూజీడీ లైన్ ఇండ్ల వరకు కనెక్షన్ కోసం సీఎంకు వివరించగా 65 కోట్ల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఇది పూర్తయితే డ్రైనేజీల నుండి కేవలం వర్షపు నీటి కోసమే పరిమితమవుతాయన్నారు. మిషన్ భగీరథ లైన్ కోసం 20 కోట్లు మంజూరు చేయించానని, అర్గుల్ నుంచి నిజామాబాద్ వరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని తీసుకువచ్చి నగర తాగునీటి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. మరోసారి గెలిపిస్తే రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా నిజామాబాద్‌ను తీర్చిదిద్దుతానని అన్నారు. అభివృద్ధి కొనసాగాలన్నా. 24 గంటల నీటి సరఫరా జరగాలన్నా.. యూజీడీ పూర్తి కావాలన్నా.. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మెజారిటీ మైనారిటీ అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేశానని చెప్పారు. కార్యక్రమంలో నిజామాబాద్ నగర జర్నలిస్టులు నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల ఆర్ఎన్ కన్వెన్షన్ లో ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ సమావేశంలో శుక్రవారం పాల్గొన్నారు. నిజామాబాద్ నగరం మరింత అభివృద్ధి చెందడం కోసం, సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్తించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, సిర్ప రాజు, ఆర్ఎంపి, పాఎంపి అసోసియేషన్ అధ్యక్షులు పుల్గం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఓట్లకోసం వచ్చే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రశ్నించండి

- సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నిజామాబాద్ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంకై గొంతెత్తాలని, ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను ప్రశ్నించాలని నగర ప్రజలకు పిలుపునిస్తూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్‌తో, కోటగల్లి, ఇంద్రాపూర్, నాందేవ్ వాడ ప్రాంతాల్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నిజామాబాద్ 1931లో మున్సిపాలిటీగా ఏర్పడి, 2005లో మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించిందన్నారు.నగర ప్రజలకు కార్పొరేషన్ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు విఫలమయ్యారన్నారు. మున్సిపాలిటీగా ఏర్పడి 92 సంవత్సరాలు కావస్తున్నా, ఇప్పటికీ నగర ప్రజలకు ఇప్పటికీ స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 ఏళ్ల క్రితం వేసిన పైప్ లైన్‌తోనే తాగునీరు సరఫరా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్లు పగిలి రిపేర్లకు గురై తాగునీరు కలుషితమవుతుందన్నారు. వర్షాలు పడితే నగర శివారు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు అధ్వానంగా మారి నరకాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములు, వాగులు, శివారు ప్రాంతాల చెరువులను, గుట్టలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తున్నారన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం అవినీతికి కేంద్రంగా మారిందన్నారు. డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా, ఓట్ల కోసం వచ్చే పాలకవర్గ పార్టీలను నిలదీయాలని నగర ప్రజలకు పిలుపునిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోదావరి సంధ్యారాణి, పివైఎల్ జిల్లా కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి నాయకులు జైత్రామ్, అబ్బు, మహేష్, కుమార్, సందీప్, రాజేష్, సుజాత, లక్ష్మి, శైలజ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని ఏడు వార్డుకు చెందిన పలువురు మహిళలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలకు ఆకర్షితులై ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ రెడ్డిని గెలిపించాలని పట్టణంలోని 15 మంది మహిళలు ఆకుల ప్రశాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

రాష్ట్రం అమ్మేసినా.. గ్యారెంటీలు అమలుకావ్

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు.. మోసపూరిత హామీలు
- బీడీ కార్మికులకు కటాఫ్‌డేట్ ఎత్తివేస్తాం : బాజిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఆరు అబద్ధాలేనని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం అమ్మేసిన ఆరు గ్యారంటీలు అమలు కావని, కాంగ్రెస్, బీజేపీని నమ్మితే మోసపోతని, అలాంటి వారి మాటలు నమ్మొద్దని నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం డిచ్ పల్లి మండలం లోని మిట్టపల్లి, కమలాపుర్,రాంపూర్ డి,రాంపూర్ తాండ, నర్సింగాపూర్, బిబీపూర్, బిబీపూర్ తాండ,యానంపల్లి, ఇందల్ వాయి మండలంలోని మేగ్య నాయక్ తండా, స్టేషన్ తండా,సంస్థాన్ సిర్నపల్లి నల్లవెల్లి గ్రామలలో బాజిరెడ్డి గోవర్ధన్ కు మహిళలు తిలకం దిద్ది మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. మేమంతా మీవెంటే ఉంటామని మహిళలు బాజిరెడ్డి గోవర్ధన్‌కి మాటిచ్చారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో ఐదు గ్యారంటీలను అమలు చేయడంలేదని,సరైన సమయానికి కరెంటు ఇవ్వక పంటలు ఎండు ముఖం పడుతున్నాయని, వారి మాటలు ఎలా ప్రజలు నమ్ముతారని అన్నారు. బీడీ కార్మికులకు కట్ అఫ్డేట్ ఎత్తివేసి ప్రతి ఒక్క బీడీ కార్మికులకు పెన్షన్ అందజేస్తామని చెప్పారు. నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూటకోర్ మాటలను నమ్మవద్దని అన్నారు. అభివృద్ధి చేశానని మీరందరూ నమ్మితేనే మీరు ఓటు వేయండని.. చేసిన అభివృద్ధిలో ఏమైనా పొరపాట్లు ఉన్నా ఇక నుంచి ప్రతి ఒక్కరూ నేరుగా తనవద్దకు వచ్చి అడగవచ్చని అన్నారు. మీరంతా ఆశీర్వదిస్తే రెట్టింపు ఉత్సాహంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. రేటెంత రెడ్డి అలియాస్ రేవంత్ రెడ్డి.. ఓటుకు నోటు దొంగ... ఒకరిని విమర్శించేటప్పుడు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ నష్టాల్లో ఉన్నదాన్ని , లాభాల బాట పట్టించడం జరిగిందని, ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత

జీతం, టిఏలు, డిఏలు, ప్రభుత్వ బంగ్లా తీసుకోకుండా పనిచేయడం జరిగిందని, బాజిరెడ్డి వ్యక్తిత్వం గురించి బస్ కండక్టర్, డ్రైవర్‌ను అడిగిన చెప్తారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక్కరికైనా రైతుబంధు. కల్యాణ లక్ష్మి, రైతు బీమా, 2వేల పెన్షన్, కల్యాణ లక్ష్మి తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, 50 ఏళ్ల పాటు పాలించిన కాంగ్రెస్లకు అప్పుడు ఇవన్నీ చేయాలని గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయడంలేదని అన్నారు. సామాన్య కార్య కర్తలే ప్రచార క్యాంపెయినర్లని, ప్రతి ఒక్కరూ బాజిరెడ్డి అభ్యర్థిగా మారి ఇంటింటికి ప్రచారం సాగించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ , జిల్లా యువ నాయకులు, జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్మోహన్ , ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, దాసరి లక్ష్మీ నర్సయ్య, మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, చిలువెరి దాస్, శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరెడ్డి, మోహన్ నాయక్, సర్పంచులు తెలు విజయ్ కుమార్,విజయ లక్ష్మి లక్ష్మారెడ్డి, మోహన్ నాయక్, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్



బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇండోర్ స్టేడియంకు రూ.15 లక్షలు విరాళం



విరాళం అందజేసిన దయానంద్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంలో 'ఇండోర్ స్టేడియం' కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త, చిట్టాపూర్ వాస్తవ్యులు దయానంద్ రెడ్డి రూ.15 లక్షల రూపాయలను విరాళం అందజేశారు. శుక్రవారం చైతన్య యువజన సంఘం ఆవరణలో 'ఇండోర్ స్టేడియం' నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. రానున్న రోజుల్లో సైతం క్రీడా రంగానికి తనవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం గ్రామస్తులు దయానంద్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి గంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, పీడీ రాజ్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, టి.సాయన్న, మోతే గంగారెడ్డి, ప్రవీణ్ కుమార్, పీఈటీ శ్యామ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు..

సవాలును స్వీకరించలేని ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్
- బాల్కొండ, భీంగల్ మండలాల్లో ప్రచారం

నవతెలంగాణ-బాల్కొండ/భీంగల్

కర్నాటకలో పథకాలు అమలు కావట్లేదని బాల్కొండ నియోజకవర్గంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రశాంత్ రెడ్డి కర్నాటక ఎమ్మెల్యే ఇక్కడ బాల్కొండకు వచ్చి సవాలు విసిరితే ఆ సవాలు స్వీకరించలేక పారిపోయి మళ్లీ తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. ప్రశాంత్ రెడ్డికి దమ్ముంటే కర్నాటక వెళ్లి అక్కడ కాంగ్రెస్ గ్యారంటీలు అమలు అవుతున్నాయో లేదో తెలుసుకోవాలని, అక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ స్వయంగా చూపిస్తారని తెలిపారు. శుక్రవారం బాల్కొండ మండలం ఇత్వార్ పేట్, జలాల్ పూర్, నాగాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఐదు పథకాలను అమలు చేస్తుందని, డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బంపర్ మెజారిటీతో



భీంగల్ : మాట్లాడుతున్న సునీల్‌కుమార్

గెలుస్తుందని, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, కోట్ల రూపాయల దోపిడీ చేసి తెలంగాణ ప్రజలను నిలువునా ముంచారని, తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు.

అవినీతికి కేరాఫ్ బీఆర్ఎస్ ప్రభుత్వం

భీంగల్:తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అవినీతికి కేరాఫ్‌గా నిలిచిందని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని, మరోసారి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కర్ణాటకలో పథకాలు అమలు కావట్లేదని తప్పుడు ప్రచారం చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. భీంగల్ పట్టణంతోపాటు ముచ్కూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన వృద్ధురాలు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కు చెందిన నల్ల గంగవ్వ 85 సంవత్సరాలు శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని అన్నారు.



బ్యాలెట్ ఓటు వేస్తున్న వృద్ధురాలు

అమిత్‌షాకు స్వాగతం పలికిన క్షత్రియ విద్యాసంస్థల యాజమాన్యం

నవతెలంగాణ-ఆర్మూర్

సకల జనుల విజయ సంకల్ప సభ కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు చేపూర్ లో గల క్షత్రియ పాఠశాల ఆవరణలో హెలి ప్యాడ్ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఎడ్యుకేషనల్ సొసైటీ క్షత్రియ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ అల్జాపూర్ లక్ష్మీనారాయణ్ , కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, సెక్రటరీ కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టుశాలువ, పుష్పగుచ్చం జ్ఞాపికతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అల్జాపూర్ రాజసులోచన, అల్జాపూర్ వీరేంద్ర, అల్జాపూర్ పరీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.



అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న క్షత్రియ విద్యాసంస్థల యాజమాన్యం

భర్త గెలుపు కోసం ప్రచారం



ఓటు వేయాలని కోరుతున్న సునీల్‌కుమార్‌రెడ్డి సతీమణి దీప్తి

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సతీమణి దీప్తి శుక్రవారం కిసాన్ నగర్ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తన భర్త సునీల్ కుమార్‌ని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ప్రతి ఇల్లు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రధాన వీధుల వెంట ఉన్న దుకాణదారుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. తన భర్త నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజాసేవలో కొనసాగుతున్నారని అన్నారు. ఈసారి ముత్యాల సునీల్ కుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .తన భర్తను గెలిపిస్తే బాల్కొండను అభివృద్ధి చేస్తారని తెలిపారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ప్రచారంలో డీసీసీ డెలిగేట్ బాల్కొండ మండల పార్టీ ఉపాధ్యక్షుడు తమ్మే కపిల్, జక్క రాజలింగం, గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, చకా మోహన్, లక్ష్మి నారాయణ, చైనినగేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వార్డు పదవికి రాజీనామా

నవతెలంగాణ-నందిపేట్

తమ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వార్డు సభ్యులు భోగ రాము తన పదవికి రాజీనామా చేశారు. మండలంలోని వెల్మల్ గ్రామ పంచాయతీ 13 వార్డు కు చెందిన భోగ రాము గ్రామంలో అభివృద్ధి కుంటు పడిందని పలుమార్లు సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని దీంతో తీవ్ర మనస్థాపానికి గురై తన పదవికి రాజీనామా చేసిన తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో నాగవర్ధన్ కి అందజేశారు. పంచాయతీ నిధుల నుంచి ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వార్డులో సీసీ రోడ్లు లేవని, డ్రైనేజీలు శుభ్రం చేయడం లేదని దోమల బెడదతో పాటు తాగు నీరు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోయారు. తమ వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాలనీవాసులు తనను నిలదీస్తున్నారని దీంతో ఏం చేయలేక తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు భోగ రాము తెలిపారు.

పార్టీలకతీతంగా ఆశీర్వదించండి

- మీరు మంచి మెజారిటీ ఇస్తే.. మంచి స్థానం
- మంత్రి ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గ్రామాల్లో అభివృద్ధిని అందించడంలో తాను ఈ పార్టీ ఆ పార్టీ అని చూడలేదని, ఇప్పుడు పార్టీలకు అతీతంగా తనను ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి, బాల్కొండ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్, లక్కోరా గ్రామాల్లో ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాళేశ్వరం నీటిని పోచంపాడ్‌లో నింపడం ద్వారా గుత్ప, నవాబు ఎత్తిపోతలకు నీటికి కొరత లేకుండా చేశానన్నారు. ఈ ఎత్తిపోతలకు నీటి కొరత లేకుండా పోవడంతో లక్కోరా, అమీనపూర్ గ్రామాల్లో చెరువులకు కూడా నీటి ఢోకా లేకుండా పోయిందన్నారు. ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా ఏప్రిల్ నెలలో కూడా చెరువులు నింపి పెట్టానన్నారు. కుల సంఘ భవనాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు తెచ్చానన్నారు. ఈ ప్రొసీడింగులకు వట్టి కాగితాలని, దిగజారి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అవి వట్టి కాగితాలు కావు, గట్టి కాగితాలన్నారు. ఈ కుల సంఘ భవనాలు, గృహ లక్ష్మీ ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టుకోవచ్చని, బిల్లులు తప్పకుండా వస్తాయని, అందుకు తనదే జిమ్మేదార్ అని స్పష్టం చేశారు. మీరు మంచి మెజారిటీతో గెలిపిస్తే కేసీఆర్ మంచి పొజిషన్‌లో ఉంచుతారన్నారు. తాను మంచి పొజిషన్‌లో ఉంటేనే మళ్లీ ఎంతో అభివృద్ధిని అందించగలుగుతానన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సగానికి పైగా పైరవీకారుల పాలైనవేనని గుర్తు చేశారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కరోనా కష్టకాలంలో కూడా పింఛన్లు, రైతుబంధు ఆపకుండా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈ ఓట్లు మన అభివృద్ధిని, సంక్షేమాన్ని కొనసాగించుకునే ఓట్లు అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తాం

- మాలమహానాడు
- కాంగ్రెస్ పార్టీలో 100 మంది చేరిక

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు, పాములబస్తి మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల కిష్టయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడుగు గంగాధర్ ఆధ్వర్యంలో గల్లీ వాసులు, మాల సంక్షేమ సంఘం సభ్యులు సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి వర్యులు మొహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కిష్టయ్య మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపిస్తామని అన్నారు. కార్యక్రమం లోమాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కేశ వేణు, నరాల రత్నాకర్, 43డివిజన్ ఇంచార్జి సలీం, జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి నాంది వినయ్ కుమార్ పాల్గొన్నారు.



షబ్బీర్ అలీ సమక్షంలో చేరిన పలువురు

ఆశీర్వదించడం మరింత అభివృద్ధి చేస్తా

- రోడ్ షోలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్‌గుప్త
- పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత


రోడ్‌షోలో ఎమ్మెల్సీ కవిత, బిగాల గణేష్‌గుప్త, తదితరులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా 11వ డివిజన్‌లోని 50 క్వార్టర్స్, పూజారి కాలనీ, బహుజన్ కాలనీ, అసద్ బాబా నగర్, బాబన్ సాబ్ పహాడ్‌లో రోడ్ షో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో అభివృద్ధి కి నోచుకోని నాగారం ప్రాంతాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేసానని, నాగారం నుండి సిటీలోకి బిటి రోడ్లు నిర్మించామని తెలిపారు. ప్రతి వీధిలో సిసి రోడ్లు నిర్మాణం చేశాని, గతంలో నీటి ఎద్దడితో నాగారం ప్రజలు బాధపడేవారని, ప్రత్యేక మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేసి నాగారం ప్రజల సమస్యను తీర్చామని అన్నారు. బాబాన్ సాబ్ పహాడ్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో అసెంబ్లీలో మాట్లాడి నిధులు తెచ్చి నూతన బ్రిడ్జి నిర్మిస్తున్నామని తెలిపారు. నాగారంలో సకల సదుపాయాలతో గురుకుల పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇయ్యాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి భరోసా నిస్తూ తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి 15 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ట్రీట్ ఇస్తామని తెలిపారు. నిరుపేద మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3000 భృతి అందిస్తామన్నారు. మరోసారి ఆశీర్వదించండి నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,కార్పొరేటర్ బొడిగం కోమల్ ? నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పతి కోసం సతి ప్రచారం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సతీమణి బాజిరెడ్డి వినోద, చిన్న కోడలు దీపికా-అజయ్ శుక్రవారం మిట్టాపల్లి, రాంపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్యాలట్ పేపర్ నమూనాను మహిళలకు చూయిస్తూ ఓట్లు వేసే విధానాన్ని వారు చూయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మోసపూరిత మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాటలు నమ్మొద్దని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి వెంట బీఆర్ఎస్ మహిళ విభాగం అధ్యక్షులు గీత, ప్రధాన కార్యదర్శి ఆల్వాల బుచ్చమ్మ, ఇందల్ వాయి బిఅర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పులి వసంత,మహిళ సంఘాల నాయకులు ఉన్నారు.



గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానకుర్తి, మోపాల్, సింగంపల్లి తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా సాయి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో గురించి ప్రజలందరికీ వివరించారు. రాబోవు ఎలక్షన్లో డాక్టర్ భూపతి రెడ్డికి ఓటు వేసి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకాలను సౌభాగ్య లక్ష్మి ,500 రూపాయలకే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి కచ్చితంగా జరుగుతుందని అన్నారు. మోపాల్ మండలమంటేనే కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని ఇక్కడ ప్రతి ఎలక్షన్లలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బ్రహ్మాండమైన విజయం అందిస్తారని ఆయన తెలిపారు. మోపాల్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ విజయపరంపర కొనసాగుతుందని వచ్చేది రైతుల ప్రభుత్వం కర్షక ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాలు, అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం

- అరు గ్యారంటీ కార్డులపై మొదటి సంతకం..
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి


మాట్లాడుతున్న భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంతో పాటు, అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు బీఅర్ఎస్ ప్రభుత్వానికి చివరి ఎన్నికలని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి, మెంట్రాజ్ పల్లితండా, నకతండా, వెస్లీ నగర్ తండా, నడిపల్లి తండా, సుద్దపల్లి, కమలాపుర్, నర్సింగపూర్, రాంపూర్ డి, రాంపూర్ తండా, బిబిపూర్ తండా,అవుసల్ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ . గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారి, వారి మాటలను నమ్మవద్దని అన్నారు. ఉద్యోగం ఇవ్వకుండా యువతను మోసం చేశారనిని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన అరు గ్యారంటీ కార్డుల పథకం పైన మొదటి సంతకం ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాలను అభివృద్ధి చేయకుండా కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని, దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని తెలిపారు. 2018 ఎన్నికల్లోనూ ప్రజలకు, కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారని, వాటికి నిధులు మంజూరు కాక పనులు జరగలేదని అన్నారు. మరోసారి కుల సంఘాల పేరున ప్రొసీడింగ్ పత్రాలు, ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో లోని ప్రతి పథకాన్ని అమలు చేయడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను అందుకుంటామన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 9 రకాల వస్తువులను అందజేస్తామని పెళ్లి చేసిన వారికి లక్ష రూపాయలతో పాటు ఒక తులం బంగారం అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేశ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్,డిచ్ పల్లి మండల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, సినియర్ నాయకులు మాజీ ఎంపీపీ కంచేట్టి గంగాధర్, నర్సారెడ్డి, డాక్టర్ శాదుల్లా, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్యాం సన్, నాయకులు, డిసిసిబి డైరెక్టర్ న్యాస రాజేశ్వర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ కార్యక్రమాలకు సంఘీభావం

- టీఆర్ఎస్ పార్టీ ఎన్నారై గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల



నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఎన్నారైలందరూ సంఘీ భావం తెలుపుతున్నామని బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై గ్లోబల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ప్రవాస భారతీయులు ముందున్నా రన్నారు. నేడు భారత రాష్ట్ర సమితి గెలుపు కోసం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎన్ఆర్ఐలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్‌ని హ్యాట్రిక్ సీఎం చేయడానికి 52 దేశాల ప్రతినిధులందరూ దిశ నిర్దేశం చేసుకొని పనిచేస్తున్నామని చెప్పారు.. 9 ఏండ్లలో నిజామాబాద్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వైకుంఠధామలు, ఐటి హాబ్, సమీకృత కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేసుకున్నామని తెలిపారు. స్థానిక యువతకి ఉపాధి కల్పించడం కోసం అనేక కంపెనీలు నిజామాబాద్ నగరానికి వచ్చాయన్నారు. అభివృద్ధిని ఆదరిస్తు కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మచలం మాట్లాడుతూ.. భవిష్యత్తు బాగుండాలంటే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, వేరే పార్టీకి ఓటు వేస్తే 50 సంవత్సరాలు వెనక్కి వెళతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు కామారెడ్డిలో ఓట్లు అడిగే మొఖం లేక కేసీఆర్‌ను చూసి ఒడిపోతాం అనే భయంతో నిజామాబాద్ లో వచ్చి పోటీ చేస్తున్నారని అన్నారు. బిజెపి వాళ్ళు చేసింది ఏమి లేక మతం పేరిట రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధికి సంక్షేమానికి మద్దతుగా నిలుస్తూ కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాలను గెలిపించాలని కోరారు.

ఆరెకటికలకు ఇంత అన్యాయమా

- నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ
- ఆరెకటికలతో ఆతీయ సమ్మేళనం
- బీడీ వ్యవస్థను రద్దుచేసి సిగరెట్ కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కైన మోడీ


షబ్బీర్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఆరెకటికెలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లోని ఆరెకటికలకు ఇంత అన్యాయమా అని ఆత్మీయ సమ్మేళనం లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ పట్టణంలోని కసభ్ గల్లీలోని ఆరేకటిక సంఘంలో ఆరెకటికలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నికల్లో వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అరెకటికలు 20 లక్షల మంది ఉంటారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటు బ్యాంకుగా వాడుకుని బానిసలుగా చూస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరెకటిక వర్గాలు రాజ్యాధికారంలో వాటా, ఎప్పటి నుంచో పోరాడుతున్న ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఆరికటికల విద్య కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హస్టల్స్ కాలగర్భంలో కలిసిపోయాయన్నారు.

యాటలు మండీల నుంచి తెచ్చే సమయంలో ప్రమాదానికి గురైతే వాటికి నష్టపరిహారం అందించడం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. హక్కుల కోసం కార్యక్రమాలు ఎన్నో చేసినా ప్రభుత్వం స్పందించక పోవడం విచారకరని అన్నారు. విద్యా, వైద్యం ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి పేద కుటుంబాలకు అన్ని అందిస్తామని తెలిపారు.

నిజామాబాద్ పట్టణంలోని మారుతి నగర్‌లో నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ బీడీ కార్మికులతో సమావేశమై వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. బీడీలపై నిషేధం విధించడానికి పార్లమెంటులో బీజేపీ మోడిప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు రాష్ట్రపతి వద్దకు వెళ్లి దాన్ని ఆపగలిగామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో స్వయంగా బీడీలు చుట్టి వారి సమస్యలు తెలుసుకొని చలించిపోయారన్నారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాలకు బీడీ పని తప్ప వేరే మార్గం లేదని తెలిపారు. సిగరెట్ కూడా పొగాకు సంబంధించిందే అయినా దాన్ని రద్దు చేయకుండా పేదలకు జీవన ఉపాధి కల్పించే బీడీ వ్యవస్థను రద్దుచేసి సిగరెట్ కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై పేదల జీవితాలను రోడ్డుపాలు చేయాలని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీడీ కార్మికులను ఆదుకొని వారికి ఆరోగ్య భద్రత కల్పించి వారి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. బీడీ పరిశ్రమను రద్దు చేస్తే దానికి రెండింతలు ఆదాయం వచ్చే భరోసా కల్పించిన తరువాతే ఏదైనా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. బీడీ కార్మికులంతా ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ ఇల్లు కట్టించి వారి పిల్లలకు సరైన విద్యా, వైద్యం అందే విధంగా సహకరించి వారి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.

బీజేపీ, దాని మిత్రపక్షాలను చిత్తుగా ఓడించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



మాట్లాడుతున్న రమేష్‌బాబు

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలను చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ప్రజలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో వర్ని ఏరియా పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మేకల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను ఓడించి, ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని ఓటర్లు కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గంగాధరప్పా, సాయగౌడ్, బొర్ర గంగాధర్, నాగనాథ్, గణపతి, గంగామణి, సాయిబాబు, గాయత్రి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల కమిటీ ఎన్నిక


ఎన్నికైన వడ్డెర కమిటీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వడ్డెర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఎ.సాయిలు పేర్కొన్నారు. అధ్యక్షులుగా ఎ.సాయిలు, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్, ఉపాధ్యక్షులుగా రంగయ్య, కందిగంగ స్వామి, కోశాధికారిగా రాజన్, సంయుక్త కార్యదర్శిగా శేఖర్, ఆర్గనైజర్‌గా బాబు, ముఖ్య సలహాదారులుగా హనుమంతు, గంగారెడ్డి, చిన్న సాయిలు, లక్ష్మణ్, సాయిలు, ఎం.సాయిలు తదితరులున్నారు.

బాగేపల్లిలో విస్తృత ప్రచారం


కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రైతు బాంధవుడు సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. మచ్చలేని నాయకుడు తమ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసవ్వ, బి.సాయికిరణ్, ఉప్పరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- నిజాంసాగర్ మండలంలో ప్రచారం

నవతెలంగాణ-నిజాంసాగర్

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. ఉమ్మడి మండల కేంద్రంలోని నాలుగో విడత ప్రచారంలో భాగంగా సింగీతం, తెల్గాపూర్, ధూప్‌సింగ్ తండా, గిర్నితాండ, కొమలంచ, గాలిపూర్, మకుదుంపూర్, మహమ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి హనుమంతు షిండే ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని ఆయన అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతి గ్రామాన్ని కెసిఆర్ ఎంతో ఆధునికంగా అభివృద్ధి చేశాడని ఆయన అన్నారు. మీరు వేరే పార్టీకి ఓటు వేసే ముందు తెలంగాణ రాకముందు తెలంగాణ ఏ విధంగా వెనుకబడినట్లు ఉండేనో ఒక్కసారి ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణ రాకముందు పొద్దున 6 గంటలకు కరెంటు పోతే మళ్ళీ సాయంత్రం 6 గంటల వరకు వచ్చేదని ఆయన గుర్తు చేశారు. కానీ ఇప్పుడు 24 గంటల కరెంటు ప్రతి గ్రామంలో ఉంటుందని ఆయన అన్నారు. దీనివల్ల ఎంతోమంది చిరు వ్యాపారులు ఆర్థికంగా వాళ్ళ వ్యాపారం మెరుగుపడిందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామాన్ని అభివృద్ధే ధ్యేయంగా ప్రతి గ్రామంలో ఇద్దరిని సమన్వయకర్తలను ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే వాళ్లే నా దృష్టికి తీసుకొస్తారని దాని ద్వారా ప్రతి గ్రామంలో సమస్యను వెంటనే తీర్చడానికి అన్ని వేళలో కృషి చేస్తానని ఆయన అన్నారు. అలాగే చిరు వ్యాపారులు అయిన నాయి బ్రాహ్మణ, రజక సోదరులకు సబ్సిడీ కరెంటు మీటర్లను అందిం చామని దానిద్వారా 300 యూనిట్ల వరకు ఎలాంటి రుసుము లేకుండా వాడుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. దీని ద్వారా మండలంలోని నాయి బ్రాహ్మణ, రజక సోదరులు లబ్ధి పొందు తున్నారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ వచ్చిన తర్వాత చిరు వ్యాపారులకు ఎంతగానో అండగా ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కూడా చేసిన పనులను గుర్తుచేసుకొని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపిం చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ దఫేదర్ రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, సిడిసి చైర్మన్ గంగారెడ్డి, ఉమ్మడి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, గుణుకుల్ సొసైటీ చైర్మన్ వాజిత్ అలీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

కాంగ్రెస్ సభకు నిరుద్యోగులు తరలిరండి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

- నిరుద్యోగ జేఏసీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు ఈ నెల 25న జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, ఈ సభకు నిరుద్యోగులు భారీ ఎత్తున తరలిరావాలని బాన్సువాడ నిరుద్యోగ జేఏసీ కరపత్రాలను విడుదల చేసింది. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరుద్యోగ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హాయంలో నిరుద్యోగులకు చేసిందేమీ లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా పనులు చేశారు తప్ప నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదంటూ విమర్శించారు. ఉన్నత చదవులకు సరిగ్గా స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదని, ఫీజ్ రీయంబర్స్‌మెంట్ లేదని అన్నారు. ఆరోగ్యశ్రీ ఆగమాగం అయిందని, సరైన విద్య వైద్యం లేదని తెలిపారు. నిరుద్యోగులందరూ చేయి గుర్తుకు ఓటు వేసి.. కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని తెలిపారు. కార్యక్రమంలో నిరుద్యోగుల జెఎసి నాయకులు ప్రేమ్‌కుమార్, నవీన్, సంగప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు



నవతెలంగాణ-రామారెడ్డి

మండల వైస్ ఎంపీపీ రవీందర్‌రావుతో పాటు గిద్ద ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, రామారెడ్డి ఎంపీటీసీ నూనె భాగ్యలక్ష్మి శ్యామ్ శుక్రవారం రాత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల సర్వసభ్య శుక్రవారం నిర్వహించాల్సి ఉండగా.. ఎలక్షన్ కోడ్ ఉన్నందున సమావేశం వాయిదా వేసినట్లు ఎం.పి.డి.ఓ లక్ష్మీ తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాలే.. బీఆర్ఎస్ పార్టీ లక్ష్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షులు రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాం సుధాకర్ సెట్ వారి సహచరులు 50 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కోసం కృషిచేసిన గంగారంకు టికెట్ ఇవ్వకుండా తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి కాంగ్రెస్ పార్టీ టికెట్ పొందిన లక్ష్మీకాంతరావుకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడంతో నిరుత్సాహం చెంది బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతరపార్టీల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నా రన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, మోస పూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని వివరిం చారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేసి గ్రామాభివృద్ధిలో అంద రూ భాగస్వాములు కావాలని, భవిష్యత్‌లో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ రమేష్, ప్రేమ్ సింగ్, హనుమంత్‌రెడ్డి, మమ్మద్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరుతున్న సుధాకర్ సేట్

c m y k

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్ అభ్యర్థి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-రెంజల్

గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు పార్టీ కార్యకర్తలకు అప్పగించారని, సామాన్యులకు ఎలాంటి పథకాలను అందించిన పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గడపగడపకూ ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన గ్రామంలోకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు దొందు దొందేనని, ప్రజలను మోసం చేయడంలో దిట్ట అని ఆయన ఎద్దేవా చేశారు. గత 10 సంవత్సరాలుగా రైతులను మోసం చేశారని, తరుగు పేరుతో రైతులను దివాలా తీశారని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మండల కేంద్రంలోని బందల రోడ్డు, మాచాపురం రోడ్డు, గంగమ్మ తల్లి రోడ్డుతో పాటు బస్సుల కోసం శివాలయం నుంచి బస్టాండ్ వరకు బైపాస్ రోడ్డు పూర్తి చేయిస్తానని ఆయన పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు తరుగు పేరుతో నిలువున ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500, మహిళా సోదరీమణులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, పది లక్షల రూపాయలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఐదు లక్షలు, ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి ఆరులక్షలు, నిరుద్యోగ భృతి, యువతకు ప్రతి నెల 4వేల రూపాయలు, ప్రతి కుటుంబానికి 2 యూనిట్లు ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకం కింద ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ప్రతి ఏటా 15 వేల రూపాయలు రైతులకు అందజేయనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణం రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జి సాయిరెడ్డి, సి హెచ్ రాములు, జిల్లా నాయకులు జావిద్ ఉద్దీన్, ధనుంజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు నితీన్, ఎం.ఎల్.రాజు, మండల ఉపాధ్యక్షులు గంగాకృష్ణ, సాయిబాబాగౌడ్, గంగా గౌడ్, మాజీ ఎంపీటీసీ సవిత, ఇందిరారెడ్డి, బి.రవి, యువజన మండల అధ్యక్షులు కార్తీక్ యాదవ్, సోక్కుల సాయిలు, షేక్ సద్దాం, సయ్యద్ సల్మాన్, సిద్ధ సాయిలు, శంషాద్దీన్, ఎల్.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ..

- గోవింద నామస్మరణతో మర్మోగిన గిరి ప్రాంతం


ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని నింబాచల కొండపై శ్రీవారి కార్తీకమాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీ నరసింహుని ఆయుధ శ్రేష్ఠమైన చక్ర స్వాముల వారిచే కొండ ప్రదక్షిణము నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు ఉత్సవ యాగ సంరక్షణ కొరకు శ్రీ చక్ర స్వాముల వారిచే లింబాద్రి కొండ ప్రదక్షిణం చేపట్టారు. ఈ గిరి ప్రదక్షిణ ఏడాదిలో ఒక్కసారే ద్వాదశి రోజున నిర్వహిస్తారు. శ్రీ చక్ర స్వాముల వారిని పల్లకిలో పుష్పాలంక్రుతలను జేసీ, మంగళవాయిద్యాలు, మేళ తాళముల మధ్య భగవంతుని సంకీర్తనలతో భక్త జనులు వెంటరాగ కొండ (గిరి) ప్రదక్షిణ గావించారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా కొండ గోవింద నామ స్వరణతో పులకించిపోయింది.

న్యాయవాదులకు ఉత్తమ సేవా అవార్డులు


అవార్డులు అందుకుంటున్న న్యాయవాదులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణానికి చెందిన ఇద్దరూ న్యాయవాదులకు హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ద్వారా బెంగళూరులో ఉత్తమ సంఘ సేవ అవార్డులను అందుకున్నట్టు సలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెంగళూరు పట్టణంలోని కోరమంగల్ క్లబ్‌లో బుధవారం జాతీయస్థాయి ఉత్తమ సంఘ సేవ అవార్డులను హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణానికి చెందిన న్యాయవాది ఎంఏ సలీం, మహిళా న్యాయవాది షబానా బేగం, మొహమ్మద్ వల్లీలుల్లాకు హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సోనుసింగ్ భారత్, జాతీయ ఉపాధ్యక్షులు, లీగల్ అడ్వైజర్ మహమ్మద్ సాయిల్ ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ సంఘ సేవ ప్రశంసపత్రాలను, మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారని తెలిపారు. మహిళలు బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు దాడులకు అడ్డుకట్ట వేయాలన్నారు. అలాగే మానవ హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కార్యక్రమాలను జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళ న్యాయవాది షబానా బేగం మాట్లాడుతూ తమపై పూర్తి నమ్మకంతో ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తూ మమ్మల్ని ఆదరించి సన్మానించినందుగానూ కృతజ్ఞతలు తెలియజేశారు.

కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

- విద్యార్థి సంఘాల డిమాండ్
- ఎంఈవోకు వినతి


వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలో గల పెర్కిట్ ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం స్కూల్లో విద్యార్థులను లైంగికంగా వేధించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ.. చదువులు నేర్పించే గురువులే ఇలా లైంగిక దాడులు చేయడం సరికాదని వారన్నారు. అలాగే ఈ ఘటనపై రెండు రోజుల ముందే ప్రధానోపాధ్యాయురాలికి తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, దీనిని గోప్యంగా ఉంచడానికి సహకరించిందని వారన్నారు. శుక్రవారం ఉదయం విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్‌కి వచ్చి ప్రశ్నిస్తే ఎలాంటి సమాధానం లేకుండా ఉన్నారని వారన్నారు. ఈ ఘటనపై ప్రధానోపాధ్యాయులు రెండు రోజులు ముందుగా ముందే తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరైన పద్ధతి కాదని వారన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే ఆ ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఏరియా ప్రధాన కార్యదర్శి డి.నిఖిల్, ఏరియా నాయకులు బాలు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నక్సలైట్ల కుటుంబాలను ఆదుకుంటా..

- బీఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగాధ సిద్ధరాములు


మాచారెడ్డి : ప్రచారం నిర్వహిస్తున్న బీఎల్ఎఫ్ అభ్యర్థి సిద్ధిరాములు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మాచారెడ్డి : మాజీ నక్సలైట్ల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటానని బీఎల్ఎఫ్ సిద్ధిరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నారం, అక్కాపూర్, భవానీపేట్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. భూమి భుక్తి కోసం పోరాడి అమరులైన కుటుంబాలు నేడు ఆర్థికంగా చితికిపోయి ఉన్నాయని బీఎల్ఎఫ్ పార్టీ గుర్తు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే తనకు వచ్చే వేతనాన్ని ఒక్కొక్క కుటుంబానికి ఒక నెల అందజేస్తానని అన్నారు. పేదలు సైతం ఆర్థికంగా చితికిపోయి ఉన్నారని వారిని ఆదుకునేందుకు తానెప్పుడూ ముందుంటానన్నారు. తాను గతంలో నక్సలైట్ అని వారి కుటుంబాలు ఎలా ఉన్నాయో ప్రత్యక్షంగా తెలుసన్నారు. ఎలాంటి భూమి లేకుండా ఉన్నవారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నా జీవితమే పేదలకు, కార్మికులకు అంకితమైందన్నారు. ఈ ప్రచారంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, స్వప్నమాల, శ్యామల, లక్ష్మీ, జ్యోతి, రాజమణి, సుజాత, లావణ్య, విజయ, బాలమణి, నాగేష్, సాదు మూర్తి, ధర్మారెడ్డి, భవానీపేట్ తలారి స్వామి, సరిరాధ భూమయ్య, కీర్తన, బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే.. సిద్ధిరాములు జీవిత అంకితం..

కామారెడ్డి : పేదలకే సిద్ధిరాములు జీవితం అంకితమని బీఎల్ఎఫ్ నాయకులు అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్, దేవునిపల్లిలో గంగామని, మురళి బృందంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల బాగుకోసమే సిద్ధిరాముల జీవితాన్ని అంకితం చేశారని, కార్మికుల నాయకునిగా ఉండి ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించినప్పటికీ, పేదప్రజల కష్టాలను పూర్తిస్థాయిలో తొలగించకపోవడంతో అసెంబ్లీకి వెళ్లి అసెంబ్లీలో పోరాడి పేదల కష్టాలు తీర్చేందుకు కృషి చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. ఈ ఒక్కసారి కార్మిక నాయకునికి ఓటు వేసి అతడిని అసెంబ్లీకి పంపిస్తే పేదల కష్టాలన్నీ తీరిపోతాయని అన్నారు. ప్రచారంలో లక్ష్మీ, విజయ, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నాయకునికే ఓటు వేయాలి..

కార్మిక నాయకునికి ఓటు వేసి కార్మికుల ఐక్యతను ఒకసారి ప్రభుత్వానికి చాటాలని బిఎల్ఎఫ్ నాయకులు అన్నారు. బిబిపేట మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నాయకులు నందు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. అలాగే దోమకొండ మండలంలోని రాఘవపూర్, క్యాసంపల్లిలో, చింతామణిపల్లిలో సైతం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత పేద ప్రజల, కార్మికుల పైన ఉందన్నారు.

రాజంపేట మండలంలో ఎన్నికల ప్రచారం

రాజంపేట్ : మండలంలో బీఎల్ఎఫ్ నాయకులు సబితా ఆధ్వర్యంలో బీఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగాధ సిద్ధరాములు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఎఫ్ గుర్తు కత్తెర గుర్తు అని కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ప్రత్యూష, నాంపల్లి శిరీష, లతా, లావణ్య, సంతు తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడోసారి గెలిపించుకోవాలి : ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-డిచ్‌పల్లి

సోషల్ మీడియాలో వచ్చే రకరకాల అబద్దాలను ప్రచారం చేస్తున్నారని, యువత వాటిని నమ్మవద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇండియాలో అత్యంత ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని, అవసరమైతే గూగుల్‌లో కొట్టి చూసుకోవచ్చని సూచించారు. నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడవసారి గెలిపించుకోవాలని ఆమె చెప్పారు. శుక్రవారం రాత్రి డిచ్‌పల్లి మండలంలోని యానంపల్లి, ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామాలలో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా కవిత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

కేసీఆర్ పోటీ చేస్తున్నా.. ఆగని వలసలు

కామారెడ్డి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రోజురోజుకూ మారుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్, కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి పోటీచేస్తున్న విషయం తెలిసిందే. అయితే కామారెడ్డి నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లోకి వలస వెళ్తున్నారు. బీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నప్పటికీ.. ఈ వలసలు ఆగడం లేదు. తద్వారా ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీ నష్టం వాటిల్లనుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బీఆర్ఎస్ నుంచి పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు ఇతర పార్టీల్లో చేరిక

- కేటీఆర్ సమన్వయం చేస్తున్నా.. మారని తీరు
- సీఎం కేసీఆర్‌కు ఎదురుగాలి


కాంగ్రెస్‌లో చేరుతున్న ఎల్లారెడ్డి ఎంపీపీ


కాంగ్రెస్‌లో చేరుతున్న దోమకొండ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి డెస్క్

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సందర్భంగా రోజు రోజుకు సమీకరణాలు మారుతున్నాయి. ఒకవైపు బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా పెంచితే, మరోవైపు కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేసే దిశగా చర్యలు చేపడుతోంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నా.. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి ప్రజా ప్రతినిధులు, నాయకులు చేరుతుండటంతో బిఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతుందోనన్న తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

ఒక వైపు కేసీఆర్ పోటీ.. మరో వైపు చేరికల జోరు

కామారెడ్డి నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్ పోటీ చేస్తే కామారెడ్డి దశా దిశా మారుతుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఎంతో ఆశతో ఉన్నారు. ఎలాగైనా సరే కేసీఆర్‌ను గెలిపించి కామారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని నాయకులు, ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన పథకాలను ప్రజలకు వివరిస్తూ 100 మంది ఓటర్లకు 10 మంది నాయకులను ఏర్పాటు చేసి జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఒక్కసారిగా దోమకొండ జడ్పిటిసి తిరుమల్‌గౌడ్, భిక్కనూర్ ఎంపీపీ గాల్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఇక ఎల్లారెడ్డి నియోజకవర్గంలో లింగంపేట్ జెడ్పీటీసీ ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి బాలరాజ్‌గౌడ్, గ్రామాలలో పేరు పొందిన ప్రజాప్రతినిధులు ఇలా ఒకరి తర్వాత ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్తున్నారోననే చర్చ ప్రజల్లో మొదలైంది.

కామారెడ్డిలో మారుతున్న సమీకరణాలు..

ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున కామారెడ్డి నియోజకవర్గంలో రోజురోజుకు సమీకరణాలు మారుతున్నాయి. మొదటగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మధ్య తీవ్ర పోటీ ఉంటుందని భావించినా.. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి మారడంతో సమీకరణాలు మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల నాయకులను చేర్చుకుని తమ ఓటు బ్యాంకు పెంచుకునే పనిలో పడింది. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, పార్టీ బలం, ప్రజలకు అందిన పథకాలు, మ్యానిఫెస్టోపై ఆశలు పెట్టుకుంది. బీజేపీ కుల సంఘాలు, మహిళలు, యువకులపై ఆశ పెట్టుకుంది.

పార్టీ మారడం నిరుత్సాహమా..?

ఒక పార్టీ నుంచి నాయకులు, ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలకు మారడం గతంలో ఉన్న పార్టీపై నిరుత్సాహమా..?, పార్టీ మారితే వచ్చే లాభం కారణంగా పార్టీ మారుతున్నారా అన్న అనుమానం నెలకొంది. ఇతర పార్టీలకు వలసల కారణంగా ప్రజలలో ఆలోచింపజేసి ఓటు బ్యాంక్ పెంచుకునే విధంగా మైండ్ గేమ్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే గెలుపోటములు ఏ విధంగా ఉన్నా సీఎం అభ్యర్థి కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసినప్పటికీ బీఆర్ఎస్ నుంచి వలసలు తగ్గడం లేదు. దీంతో ఈ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మొగ్గుచూపుతారనేది అంతుబట్టడం లేదు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ మోసం చేస్తుంది

- సంతలో గొర్రెలను కొన్నట్టు కాంగ్రెస్ నాయకులను కొంటుండ్రు
- అయినా.. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఓటర్లు అమ్ముడు పోరు
- అసలైన ఉద్యమకారుడు సురేందర్
- లింగంపేట్ రోడ్‌షోలో మంత్రి హరీష్ రావు


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలు మోసం చేస్తుందని ప్రజలు మోసపోవద్దని ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి రైతులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు. పిలిస్తే పలికే నాయకుడు మన ఎమ్మెల్యే సురేందర్ అని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఆత్మపరీక్ష చేసుకోవాలని అన్నారు. అసలైన తెలంగాణ ఉద్యమకారుడు జాజాల సురేందర్ అని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. రైతుకు రైతుబంధు ద్వారా రూ.16వేలు రాబోతున్నాయని, పెన్షన్ 2000 నుంచి 5000కు పెరుగుతుందని అన్నారు. రేషన్ దుకాణంలో సోనామసూరి బియ్యం ఇస్తామన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటుతో దొంగాట ఆడేదని ఇప్పుడు స్విచ్ వేస్తే కరెంట్ వస్తుందని రైతులకు నాణ్యమైన 24 గంటలు కరెంటును అందిస్తు న్నామన్నారు. కర్ణాటకలో రైతులకు కరెంటు బాధలు ఎక్కువయ్యాయని, ఐదు గ్యారంటీలతో వారిని మోసం చేశారని అన్నారు. ఒకప్పుడు సర్కారు దవాఖానకు పోవాలంటే ప్రజలు జంకేవారిని కానీ ఇప్పుడు సర్కారు దావఖానాలోనే ప్రసవాలతో పాటు ఎన్నో చికిత్స అందిస్తున్నామన్నారు. వారసంతలో గొర్లను కొన్నట్టుగా కాంగ్రెస్ లీడర్లు నాయకులను కొంటున్నారని కానీ నాయకులు అమ్ముడుపోయినంత మాత్రాన ప్రజలు అమ్ముడుపోరని వారు ఖచ్చితంగా జాజాల సురేందర్‌కు ప్రజలు పట్టం కడతారన్నారు. ఎన్నికలంటే ఐదు రోజుల అంగడి కాదని ఎన్నికలంటే ఐదేళ్ల భవిష్యత్తును ఎన్నుకోవడమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆత్మగౌరవంతో స్థానిక నాయకులకే పట్టం కడతారని ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన నాయకులకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు డబ్బుల సంచులకు లొంగరని కొందరు నాయకులు గ్రామాల్లోకి డబ్బుల సంచులతో వచ్చి దేవుని మీద ప్రమాణం చేపించి డబ్బులు పంచాలని చూస్తున్నారని ప్రజలు మాత్రం అభివృద్ధికి పట్టం కడతారన్నారు. నియోజకవర్గ ప్రజలు కలిసికట్టుగా పనిచేసే భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీపాటిల్, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, మాజీ మంత్రి నేరెళ్ళ ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్‌గౌడ్, మండల అధ్యక్షులు దివిటి రమేష్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య, లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, నల్లమడుగు సింగిల్‌విండో చైర్మన్ రమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గరీబుని నయీమ్, వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

'ఆన్ ది జాబ్ ట్రైనింగ్'తో ఉపాధి


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో

- డీఐఈఓ రఘురాజ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంటర్ విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్‌తో ఉద్యోగం సాధించేందుకు అవకాశాలు ఉన్నాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ అన్నారు. శుక్రవారం ఆయన నిజామాబాద్‌లోని ఇంటర్మీడియట్ వృత్తి విద్యా కోర్సులో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆన్ ది జాబ్ ట్రైనింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ శిక్షణతో ఉద్యోగం సాధించడం సులువు అవుతుందని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఇంటర్మీడియెట్ వొకేషనల్ విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ఒక వరం లాంటిదని అన్నారు. ప్రధానమంత్రి కౌశల్య కేంద్రంలో శిక్షణ నిర్వహిస్తున్న ఆన్ ది జాబ్ ట్రైనింగ్ సెంటర్లో నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆఫీస్ అసిస్టెంట్ షిప్ విద్యార్థినులు, బాలుర కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణను పరిశీలించారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ ఫిమేల్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల శిక్షణను పరిశీలించారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వొకేషనల్ అధ్యాపకులు విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని అభినందించారు. స్కిల్ పెంపొందించేదుకు విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆన్ ది జాబ్ ట్రైనింగ్ సెంటర్‌ల ట్రైనర్లను, నిర్వాహకుల కృషిని జిల్లా ఇంటర్ విద్య అధికారి అభినందించారు. ఆయా కళాశాలల్లో వొకేషనల్ విద్య బోధిస్తున్న అధ్యాపకులు భాస్కర్, రమణ, వెంకట్, వెంకట్ రాజ్, అస్మ కౌసర్, లక్ష్మి, లిఖిత తదితరులు పాల్గొన్నారు.